# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.01-12-2017.**

## పత్రికా ఖండన

ది.30.11.2017న కొన్ని దినపత్రికలలో తుందుర్రు ఆక్వా రైతుల ఆందోళనపై పోలీస్ జులుం, ధర్నాచౌక్‌లో జరిగిన కార్యక్రమంతో మత్స్యకారులను, మహిళలను పోలీసులు ఈడ్చేశారు అంటూ, అలాగే పోలీసులు విచక్షణా రహితంగా వ్యవహరించినట్లు కొన్ని ప్రచార మాధ్యమాల్లో విజయవాడ పోలీసు శాఖపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి వాస్తవాలను పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము.

విజయవాడ సి.ఐ.టి.యు వారు తుందుర్రు రైతులు గోదావరి ఆక్వాఫుడ్‌పార్క నిర్మాణానికి వ్యతిరేకంగా ది.29.11.2017న ధర్న చౌక్‌నందు ధర్నా నిర్వహించడానికి అనుమతి కోరడం జరిగింది. సంబంధిత కార్యక్రమాన్ని శాంతి భద్రతలకు, సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శాంతి యుతంగా ధర్నాఛౌక్ వద్ద ధర్నా నిర్వహించుకోవడానికి విజయవాడ పోలీస్‌శాఖ అనుమతి ఇవ్వడం జరిగింది. ధర్నా చౌక్‌వద్ద తగినంత మహిళా సిబ్బందితో బందోబస్తును ఏర్పాటుచేయడం జరిగింది.

ప్రజాస్వామ్యబద్దంగా, చట్టపరంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండే కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలకు పోలీసు శాఖ ఎప్పుడూ పూర్తి సహకారం అందిస్తుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యవ్యవస్థ అయిన భారతదేశంలో ప్రతి వ్యక్తి తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. కాని శాంతి భద్రతలకు విఘాతం, ప్రజలకు ఇబ్బందులు కలిగి, ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే ఆస్కారం ఉన్న సందర్భాల్లో పోలీసు శాఖ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది.

ది.29.11.2017న తుందుర్రుకు చెందిన మత్స్యకారులు, మహిళలు మరియు కొంతమంది స్థానిక విజయవాడ నగర నాయకులు, తుందుర్రు నందు ఆక్వాఫుడ్ పార్కు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఉపన్యాసాలు చెప్పి ధర్నాకార్యక్రమాన్ని నిర్వహించడంజరిగింది. ఉపన్యాసాలు ముగిసిన తరువాత ఆందోళనకారులను అమరావతి వెళ్ళి అసెంబ్లీని ముట్టడిద్దాం అని పిలుపునివ్వడం, వెంటనే అప్రమత్తం అయిన పోలీసులు వారిని శాంతి భద్రతలకు మరియు ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలు చేపట్టవద్దని నచ్చచెప్పడం జరిగింది. కాని ఆందోళన కారులు బలవంతంగా పోలీసులను తోసుకుని అసెంబ్లీముట్టడికి వెళ్ళడానికి ప్రయత్నించడం జరిగింది. అంతేకాక కొందరు ఆందోళనకారులు రోడ్డుకు అడ్డంగా బైటాయించి ప్రజలకు, రాకపోకలకు అసౌకర్యం కలిగించడం జరిగింది. ఆక్రమంలో వారికి నచ్చజెప్పి ప్రక్కకు తీసుకురావడానికి ప్రయత్నం చేయగా వారు రోడ్డుకు అడ్డంగా పడుకుని కదలకపోవడంతో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆందోళన కారులను సెక్షన్ 151 సి.ఆర్.పి.సి క్రింద ముదస్తు అధుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలో మహిళలను తరలించడానికి మహిళా సిబ్బందిని మాత్రమే ఉపయోగించడం జరిగింది. కాని కొన్ని పత్రికలలో మహిళలను తరలించడానికి మగపోలీసులను ఉపయోగించారని సత్యదూర ఫోటోలని ప్రచురించారు. ఇది వాస్తవంకాదు. దానికి సంబంధించిన వీడియో క్లిప్‌లను పత్రికా మిత్రులకు పంపడం జరిగింది. ఆక్లిప్పులలో మహిళలను, మహిళా పోలీసులే తరలించినట్లు స్పష్టంగా కనబడుతుంది.

సాధారణంగా ర్యాలీలు, బంద్‌లు, ధర్నాల సమయంలో విజయవాడ నగర పోలీసులు మహిళల పట్ల మరియు వారి గౌరవానికి ఎటువంటి భంగం కలగకుండా చూడటమే కాకుండా వారికి సహాయ సహకారాలు అందిస్తూ సాధ్యమైనంత వరకు మహిళా సిబ్బంది సహకారంతోనే వారిని తరలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

సామాన్య ప్రజలపై ప్రభావం చూపి, ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి, శాంతి భద్రతల సమస్యలు కలుగజేసేందుకు ఆస్కారం ఉన్న సందర్భాలలో మాత్రమే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా జరిగిన వాస్తవ పరిస్థితులను తెలుసుకుని ఫోటోలు, వార్తలని ప్రచురించి ఉంటే బాగుండేది. ఇటువంటి ఊహాజనిత మరియు దుష్ప్రచారం వల్ల పోలీసు మనోభావాలు దెబ్బతినడమే కాకుండా ప్రజలలో ఒక విధమైన అభద్రతా భావం మరియు చెడు సంకేతాలు అంది శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది.

-- xx --